డ్రైనేజీ పైపులైన్‌కు మరమ్మతులు చేయాలి



మురుగు సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, జూలై 6(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మచెరవు వద్ద మ్యాన్‌హోల్ నుంచి డ్రైనేజీ నీరు రోడ్డుపై పొంగిపొర్లడంతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆయన ఆదివారం సమస్య ఉన్న ప్రాంతాన్ని పరిశీలించి ఫోన్‌లో అధికారులకు సమస్యను వివరించి పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఎల్లమ్మచెరువు పక్కనుంచి పదహారు అడుగుల డ్రైన్‌పైప్ లైను పనులు జరుగుతున్నాయని, దీంతో డ్రైనేజీ పైపు పగలడంతో నీరు రోడ్డుపైకి వస్తుందన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాజుగౌడ్, సూపర్‌వైజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మూట్ కోర్టు పోటీలు



విజేతలకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందజేస్తున్న అతిథులు

హైదర్‌నగర్, జూలై 6(ఆంధ్రజ్యోతి): అనంత లా కళాశాల ఆధ్వర్యంలో నాలుగు అంతర్ కళాశాలల మూట్ కోర్టు పోటీలు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాల్‌మార్ట్ సీనియర్ డైరెక్టర్, ఏఐ నిపుణుడు హేమాద్రి అనంతతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ చంద్రమతి, కరస్పాండెంట్ అనంత రవి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా హేమాద్రి అనంత మాట్లాడుతూ.. న్యాయ వ్యవస్థలో ఏఐ వినియోగం ఎన్నో మార్పులు తెస్తుందన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ ఎంవీ చంద్రమతి విద్యార్థుల కృషి, అంకిత భావాన్ని ప్రశంసించారు. విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో వాదోపవాదాలు వినిపించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా అంబీర్ చెరువు

హైదర్‌నగర్, జూలై 6(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని అంబీర్ చెరువు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. చీకటిపడితే చాలు మందుబాబులు తిష్టవేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. సెక్యూరిటీ లేకపోవడంతో ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్నాయని అంటున్నారు. శుక్రవారం రాత్రి కొందరు గుర్తుతెలియని వ్యక్తులు చెరువు చుట్టూ శ్రీనివాసనగర్ కాలనీ వైపు ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను ఎత్తుకెళ్లారు. ఇలాగే వదిలేస్తే ఫెన్సింగ్ మొత్తం దొంగల పాలవుతుందని, అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.



ఫెన్సింగ్ వేసిన ప్రదేశం

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



ఏఐసీసీ అధినేత రాహుల్‌గాంధీకి బహిరంగ లేఖను విడుదల చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ తదితరులు

బర్కత్‌పుర, జూలై 6 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచినా ఏ ఒక్క హామీ ఆచరణకు నోచుకోలేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏఐసీసీ అధినేత రాహుల్‌గాంధీకి బహిరంగ లేఖను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, రూ. 25 వేల పెన్షన్ ఇవ్వాలని, ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హామీలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికలు, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక, జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ఉద్యమకారుల ఫోరం పోటీ చేస్తుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం నేతలు సురేందర్‌రెడ్డి, దయానంద్, గగన్ కుమార్, జానకిరెడ్డి, ఇంద్రకుమార్, రాంబాబు, శ్యామల, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

త్యాగాలకు ప్రతీక మొహర్రం



మూసాపేటలో పీర్ల ఉత్సవాలు

కూకట్‌పల్లి,జూలై 6(ఆంధ్రజ్యోతి): త్యాగాలకు ప్రతీక అయిన మొహర్రంను ముస్లింలు ఆదివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ధర్మ రక్షణ కోసం కర్బలా మైదానంలో వీరోచితంగా పోరాడి వీరమరణం పొందినవారిని గుర్తు చేసుకుంటూ ముస్లింలు మొహర్రం (పది రోజు సంతాపదినాలు)ను జరుపుకుంటారు. బోయినపల్లి నిర్వహించిన మొహర్రం కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నరసింహయాదవ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

పీర్ల ఊరేగింపు..

మొహర్రం సందర్భంగా మూసాపేటలో పీర్ల ఉత్సవాలు నిర్వహించారు. డివిజన్ పరిధిలో గాంధీ, ఇందిరాగాంధీ విగ్రహాల వద్ద నెలకొల్పిన పీర్లను మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్ సందర్శించారు. మైనార్టీ నాయకులు ఆయనను శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో పలువురు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేడు ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 6(ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాలతో పాటు కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కాలనీలు, బస్తీల్లో నెలకొన్న సమస్యలను నేరుగా కలిసి రాతపూర్వకంగా తెలియజేయవచ్చు. సర్కిల్ కార్యాయాల్లో పరిష్కారం కాని వాటి గురించి జోనల్ కార్యాలయంలో కూడా ఫిర్యాదు చేసి పరిష్కారం కోరవచ్చు. ఆయా కార్యాలయాల్లో జరిగే ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులు అందుబాటులో ఉంటారు.

రోడ్డు ఇలా.. ప్రయాణం ఎలా?

- గుంతలు పడి అధ్వానంగా మారిన కూకట్‌పల్లి జేఎన్‌టీయూ-ప్రగతినగర్ రోడ్డు
- నిత్యం ట్రాఫిక్‌జామ్‌తో వాహనదారుల అవస్థలు

హైదర్‌నగర్, జూలై 6(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి జేఎన్‌టీయూ నుంచి ప్రగతినగర్ వెళ్లే రోడ్డులో పలుచోట్ల భారీ గుంతలు పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్డులో నిత్యం ఎవరో ఒకరు ప్రమాదానికి గురవుతున్నారు. ఈ మార్గంలో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు జేఎన్‌టీయూ నుంచి ప్రగతినగర్ వెళ్లేందుకు ఈ రోడ్డు, ప్రగతినగర్ నుంచి జేఎన్‌టీయూకు వచ్చేందుకు మరో రోడ్డు వినియోగించేలా ప్రణాళికలు రూపొందించిన ట్రాఫిక్ పోలీసులు ఆ మేరకు వన్‌వే ఏర్పాట్లు చేశారు. అయితే ఈ రెండు రోడ్డులోను భారీగా గుంతలు ఏర్పడి వాహనాలు సజావుగా వెళ్లక తరుచూ ట్రాఫిక్‌జాం ఏర్పడుతోంది. రోడ్డు ఇలా గుంతలు పడి ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని వాహనదారులు వాపోతున్నారు.



తులసినగర్ చౌరస్తాలో గుంతలు పడ్డ రోడ్డు



హెచ్‌ఎంటీహిల్స్‌లోని మెడ్ ప్లస్ వద్ద..



హెచ్ఎంటీ హిల్స్ రామాలయం పక్క రోడ్డు



అడ్డగుట్టలో ప్రగతినగర్ రోడ్ నుంచి జాతీయ రహదారి ఎక్కేచోట..



ప్రగతినగర్ భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా రోడ్డు దుస్థితి

ఫొటోలు తీసి పంపినా స్పందించడం లేదు



జేఎన్‌టీయూ నుంచి ప్రగతినగర్ వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసమై అధ్వానంగా మారడంతో తరుచూ ట్రాఫిక్ జామ్ అవుతోంది. రోడ్డు గుంతల ఫొటోలు తీసి బాగు చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు మేము పంపించినా స్పందించడం లేదు. ఒకచోట వాటర్ లైన్ మరమ్మతులు అరకొరగా చేసి వదిలేయడంతో అక్కడ నీరు లీకై రోడ్డుపై ప్రవహిస్తుండటంతో వాహనదారులకు మరింత ఇబ్బందికరంగా మారుతోంది. శనివారం జేసీబీతో కొన్నిచోట్ల మేమే రోడ్డుకు మరమ్మతులు చేయించాం. తక్షణం అధికారులు స్పందించి ప్రగతినగర్ రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరుతున్నా.

- కేపీహెచ్‌బీ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జానయ్య

వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు



తులసీనగర్ కనకదుర్గ ఆలయంలో అమ్మవారి అలంకారం



కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మహిళలు

అల్లాపూర్, జూలై 6(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లో ఆదివారం తొలి ఏకాదశి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తులసి నగర్‌లోని కనకదుర్గా దేవి ఆలయంలో ఉదయం నుంచే మొదలైన ఏకాదశి ప్రత్యేక పూజలలో భాగంగా అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో అల్లిన మాలలతో అలంకరించారు. చామంతి, గులాబీ పూలమాలలతో పాటు క్యారెట్, ఆలుగడ్డ, దానిమ్మ, బత్తాయి, క్యాప్సికం, ఉల్లిపాయలు, బెండకాయలు వంటి కూరగాయలతో మాలలు కట్టి అమ్మవారిని సుందరంగా అలంకరించారు. అనేక రకాల ఆకు కూరలతో ఆలయ ప్రాంగణమంతా తోరణాలు కట్టి గుడి పరిసరాలను ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమాల్లో స్వర్ణలక్ష్మి, శారద, లేఖ, సంగీత, భారతి, ధనలక్ష్మి, లోవకుమారి, తులసి లక్ష్మి, పార్వతి, శ్రీలక్ష్మి ఝాన్సీ, విజయలక్ష్మి, భార్గవి, దుర్గ, జయశ్రీ పాల్గొని అమ్మవారిని అలంకరించారు. తులసి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అంకిత్, పాండు యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు సహకరించారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు



కేపీహెచ్‌బీకాలనీ, జూలై 6(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 31, వంకాయ 28, బెండకాయ 55, పచ్చి మిర్చి 50, బజ్జి మిర్చి 37, కాకరకాయ 45, బీరకాయ 45, క్యాబేజీ 17, బీన్స్ 85, క్యారెట్ 40, గోబి పువ్వు 30, దొండకాయ 40, చిక్కుడు కాయ 55, గోరు చిక్కుడు 40, బీట్‌రూట్ 28, క్యాప్సికం 60, ఆలుగడ్డ 24, కీర 28, దోసకాయ 18, సొరకాయ 15, పొట్లకాయ 23, కంద 55, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 24, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 25, ముల్లంగి 4-5, చిలగడ దుంప 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 16-20, మునగ కాయలు 8-10, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 95, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 60, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

సహాయ ఉపకరణాలకు ఆసక్తి చూపని దివ్యాంగులు

- ముగిసిన దరఖాస్తు గడువు
- హైదరాబాద్ జిల్లాకు కేటాయించినది 449
- వచ్చిన దరఖాస్తులు 273

ఓల్డ్‌మలక్‌పేట జూలై 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఉచితంగా అందించే సహాయ ఉపకరణాల దరఖాస్తు గడువు ఈ నెల 5వ తేదితో ముగిసింది. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నా కొన్ని రకాల సహాయ ఉపకరణాలపై దివ్యాంగులు ఆసక్తి చూపలేదు. హైదరాబాద్ జిల్లాకు 449 వివిధ రకాల ఉపకరణాలు కేటాయించగా కేవలం 273 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 16 రకాల ఉపకరణాలు ఉన్నాయి. వాటిలో కొన్నింటికి మాత్రమే దివ్యాంగుల నుంచి డిమాండ్ ఉంది. బ్యాటరీతో నడిచే మినీ ట్రేడింగ్ ఆటో వెహికిల్స్‌కు ఎక్కువ డిమాండ్ ఉంది. హైదరాబాద్ జిల్లాకు ఈ వాహనాలు కేవలం 3 మూడు మాత్రమే కేటాయించగా.. 46 మంది దరఖాస్తు చేసుకున్నారు. రెటిరోఫిటెడ్ మోటార్ వెహికిల్స్ కోసం ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. 102 కేటాయించగా 122 దరఖాస్తులు వచ్చాయి. డిగ్రీ చదివే విద్యార్థులకు 32 ల్యాప్‌టాప్‌లు కేటాయించగా.. 11 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. ట్యాబ్‌లు 24 కేటాయించగా.. నాలుగు దరఖాస్తులు వచ్చాయి. టెక్నికల్ విద్య నభ్యసించే హయ్యర్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు ఏఐ టెక్నాలజీ ల్యాప్‌టాప్‌లు 16 కేటాయించగా.. 13 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు.



మలక్‌పేటలోని రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమశాఖ కార్యాలయం



కాపు సంఘం లోగో ఆవిష్కరణ

కూకట్‌పల్లి కాపు సంఘం లోగోను ఆదివారం కేపీహెచ్‌బీ మూడో ఫేజ్‌లోని వరసిద్ధి వినాయక ఆలయ ప్రాంగణంలో జెమిని సురేష్ ఆవిష్కరించారు. అంతకుముందు తొలిఏకాదశి సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, జూలై 6(ఆంధ్రజ్యోతి)

శ్యామాప్రసాద్ ముఖర్జీకి నివాళి

హైదర్‌నగర్, జూలై 6(ఆంధ్రజ్యోతి): శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమాన్ని వివేకానందనగర్ డివిజన్‌లోని రామారావునగర్‌లో బీజేపీ సీనియర్ నాయకుడు గోపాల్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కె.రాఘవేందర్‌రావు హాజరై నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ముఖర్జీ చేసిన సేవలను కొనియాడారు. నాయకులు సురభీ రవీందర్ రావు, శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డి, కనకచంద్రం, మల్లికార్జున్‌రెడ్డి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో..

కూకట్‌పల్లి, జూలై 6(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర సమరయోధుడు డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఒకే దేశం.. ఒకే జెండా అనే నినాదంతో అఖండ భారతదేశ సమైక్యత కోసం కృషి చేశారని బీజేపీ కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు అన్నారు. కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో ఆదివారం డా.శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జనసంఘ్ వ్యవస్థాపకుడైన ముఖర్జీ ఆర్టికల్ 370 రద్దు కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు. దేశం ఐక్యత కోసం కృషి చేసిన శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ నేటి యువతకు ఆదర్శప్రాయుడని అన్నారు. కార్యక్రమంలో బీ.జేపీ నాయకులు శ్రీకర్‌రావు, సందీప్‌మిశ్రా, వినోద్‌కుమార్, రమేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాధవరం కాంతారావు, బీజేపీ నాయకులు



శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి



బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్



బాలానగర్ చౌరస్తాలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పించిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్

కూకట్‌పల్లి, జూలై 6(ఆంధ్రజ్యోతి): బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహానుభావుడు బాబూజగ్జీవన్‌రామ్ అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా కూకట్‌పల్లి పరిధిలోని ప్రకాశ్‌నగర్, ఓల్డ్ బోయినపల్లిలలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశం స్వాతంత్ర్యం కోసం పోరాటాలు చేశారని గుర్తుచేశారు. దళితుల అభివృద్ధి కోసం ఎంతో కృషిచేశారని తెలిపారు. నేటి యువత బాబూజగ్జీవన్‌రామ్ ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, నరేందర్‌గౌడ్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

పీజేఆర్‌నగర్‌లో..

హైదర్‌నగర్, జూలై 6(ఆంధ్రజ్యోతి): బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతిని ఆదివారం ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు రాజా, గోపాల్, రామచంద్ర, తెనాలి పంతులు, గడ్డం శ్రీను, రాజేష్, నాగేశ్వరరావు, నారాయణ, సన్యాసిరావు, పెద్దనాయుడు, జోసఫ్, అత్తర్‌సింగ్, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ చౌరస్తాలో..

కూకట్‌పల్లి, జూలై 6(ఆంధ్రజ్యోతి): అట్టడుగు స్థాయి నుంచి దేశంలో ఉన్నత స్థాయి వరకు ఎదిగిన బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం నేటి యువతకు ఆదర్శమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్ అన్నారు. జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా బాలానగర్ చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. దేశ ఉప ప్రధానిగా పేద ప్రజలకు ఎన్నో సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మయ్య, శ్రీకాంత్‌పటేల్, శివకుమార్‌గౌడ్, మధుగౌడ్, యోగేందర్, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

శాకాంబరీ దేవిగా దుర్గమ్మ



కేపీహెచ్‌బీ ఆరో ఫేజ్‌లోని ఉమారామలింగేశ్వర ఆలయంలోని విజయ కనకదుర్గ అమ్మవారు ఆషాఢ మాసం సందర్భంగా ఆదివారం శాకాంబరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

- కేపీహెచ్‌బీకాలనీ, జూలై 6(ఆంధ్రజ్యోతి)



మురుగు సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

డ్రైనేజీ పైపులైన్‌కు మరమ్మతులు చేయాలి

హైదర్‌నగర్, జూలై 6(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మచెరవు వద్ద మ్యాన్‌హోల్ నుంచి డ్రైనేజీ నీరు రోడ్డుపై పొంగిపొర్లడంతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆయన ఆదివారం సమస్య ఉన్న ప్రాంతాన్ని పరిశీలించి ఫోన్‌లో అధికారులకు సమస్యను వివరించి పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఎల్లమ్మచెరువు పక్కనుంచి పదహారు అడుగుల డ్రైన్ పైప్ లైను పనులు జరుగుతున్నాయని, దీంతో డ్రైనేజీ పైపు పగలడంతో నీరు రోడ్డుపైకి వస్తుందన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాజుగౌడ్, సూపర్‌వైజర్ శివ తదితరులు పాల్గొన్నారు.



షర్బత్ పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

మత సామరస్యానికి ప్రతీక మొహర్రం

గచ్చిబౌలి, జూలై 6(ఆంధ్రజ్యోతి): మత సామరస్యానికి ప్రతీక మొహర్రం అని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి ఆదర్శ్‌నగర్‌లో మొహర్రం పండుగను పురస్కరించుకుని షర్బత్‌ను కార్పొరేటర్ పంపిణీ చేశారు. అందరూ కలిసి సోదరభావంతో పండుగ జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

అభయాంజనేయస్వామి విగ్రహ నిర్మాణ పనులు ప్రారంభం

ఖెల్‌కాలనీ, జూలై 6(ఆంధ్రజ్యోతి): బీహెచ్ఈఎల్ ఎంఐజీకాలనీలోని రామాలయంలో ఏర్పాటు చేయనున్న 27 అడుగుల అభయాంజనేయస్వామి విగ్రహ నిర్మాణ పనులను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఉదయం సీతా రామచంద్ర స్వామికి నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలు, అర్చనలు జరిగాయి. విగ్రహ ప్రతిష్ఠాపన కోసం తీసిన పునాదుల వద్ద ప్రతిష్ఠాపన, యంత్ర పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మోహన్‌గౌడ్, నాయకులు టివి. రావు, శ్రీనివాస్, సత్యనారాయణ, దేవాలయ కమిటీ అధ్యక్షుడు కె.భీమ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు జి.బాలసుబ్రహ్మణ్యం, సీహెచ్.సత్యనారాయణ, కార్యదర్శి సి.శ్రీనివాస్, కోశాధికారి వి.ఠాగూర్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

శ్యామాప్రసాద్ ముఖర్జీకి నివాళి

హైదర్‌నగర్, జూలై 6(ఆంధ్రజ్యోతి): శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమాన్ని వివేకానందనగర్ డివిజన్‌లోని రామారావునగర్‌లో బీజేపీ సీనియర్ నాయకుడు గోపాల్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కె.రాఘవేందర్‌రావు హాజరై నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ముఖర్జీ చేసిన సేవలను కొనియాడారు. నాయకులు సురభీ రవీందర్‌రావు, శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డి, కనకచంద్రం, మల్లికార్జున్‌రెడ్డి, రేణుక తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందజేస్తున్న అతిథులు

ముగిసిన మూట్ కోర్టు పోటీలు

హైదర్‌నగర్, జూలై 6(ఆంధ్రజ్యోతి): అనంత లా కళాశాల ఆధ్వర్యంలో నాలుగు అంతర్ కళాశాలల మూట్ కోర్టు పోటీలు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాల్‌మార్ట్ సీనియర్ డైరెక్టర్, ఏఐ నిపుణుడు హేమాద్రి అనంతతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ చంద్రమతి, కరస్పాండెంట్ అనంత రవి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా హేమాద్రి అనంత మాట్లాడుతూ.. న్యాయ వ్యవస్థలో ఏఐ వినియోగం ఎన్నో మార్పులు తెస్తుందన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ ఎంవీ చంద్రమతి విద్యార్థుల కృషి, అంకిత భావాన్ని ప్రశంసించారు. విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో వాదోపవాదాలు వినిపించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా అంబీర్ చెరువు



ఫెన్సింగ్ వేసిన ప్రదేశం

హైదర్‌నగర్, జూలై 6(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని అంబీర్ చెరువు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. చీకటిపడితే చాలు మందుబాబులు తిష్టవేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. సెక్యూరిటీ లేకపోవడంతో ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్నాయని అంటున్నారు. శుక్రవారం రాత్రి కొందరు గుర్తుతెలియని వ్యక్తులు చెరువు చుట్టూ శ్రీనివాస నగర్ కాలనీ వైపు ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను ఎత్తుకెళ్లారు. ఇలాగే వదిలేస్తే ఫెన్సింగ్ మొత్తం దొంగల పాలవుతుందని, అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.



సెవెన్‌హిల్స్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



సప్తగిరి కాలనీలో సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు



వివేకానందనగర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో క్యూలో నిల్చొన్న భక్తులు



చందానగర్‌లోని ఓ ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

వైభవంగా తొలి ఏకాదశి పూజలు

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

ఖెల్‌కాలనీ, జూలై 6(ఆంధ్రజ్యోతి): తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆదివారం బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్, ఎంఐజీ కాలనీల్లోని దేవాలయాల్లో విశేష పూజలు జరిగాయి. టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఆవరణలోని అన్ని ఆలయాల్లో తెల్లవారుజాము నుంచే విశేష పూజలు నిర్వహించారు. శ్రీనివాసుని ఆలయంలో స్వామి వారి మూలవిగ్రహానికి విశేష ఫలపంచామృతాభిషేకం, అర్చనలు, తులసిపూజలు, అభిషేకాలు జరిగాయి. మహిళలు సామూహిక విష్ణు సహస్రనామార్చనలు నిర్వహించగా, భజనమండలి ఆధ్వర్యంలో వేదఅంజలి జరిగింది. దేవాలయంలో పద్మావతి, ఆండాళ్ అమ్మవారికి ఆలయాల్లో, ఆళ్వార్ ఆలయంలో నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలు జరిగాయి. యోగేశ్వరస్వామి దేవాలయంలో కంచి పరమాచార్యుల వారికి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దేవాలయ అర్చకులు రామకృష్ణమాచార్యులు, శ్రీకాంత్, దత్తుశర్మ, సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో దేవస్థాన ఆవరణలో గల అంతరాలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో నిత్యపూజలతో పాటు స్వామి వారి మూల విగ్రహానికి పంచామృతాభిషేకం, అర్చనలు నిర్వహించారు. తులసి దళాలతో లక్ష తులసి నామార్చన, తిథి గోష్ఠి తదితర విశేష పూజలు చేశారు. అయప్పదేవాలయం, మురళీకృష్ణ ఆలయాల్లో ఏకాదశి పర్వదినం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. రామాలయంలో ఏకాదశి పూజలు వైభవంగా నిర్వహించారు. సీతాసమేత శ్రీరామచంద్రస్వామికి విశేష అభిషేకాలు జరిగాయి.



వేంకటేశ్వరస్వామికి అభిషేకం చేస్తున్న దృశ్యం

సెవెన్‌హిల్స్ కాలనీలో..

హైదర్‌నగర్, జూలై 6(ఆంధ్రజ్యోతి): తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని హైదర్‌నగర్ నిజాంపేట రోడ్డులోని సెవెన్‌హిల్స్ కాలనీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, దేవాలయ ఈవో సత్యనారాయణతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు చేశారు. గాంధీ మాట్లాడుతూ.. ఏడాది కాలంలో వచ్చే 24 ఏకాదశుల్లో ఆషాఢశుక్ల ఏకాదశిని తొలి ఏకాదశిగా జరుపుకుంటారని తెలిపారు.



చందానగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయానికి తరలివచ్చిన భక్తులు

కార్యక్రమంలో నాయకులు రాజు, పోతుల రాజేందర్, శ్రీహరి, పద్మ, కుమారస్వామి, సాంబశివ రెడ్డి, నిరంజన్‌గౌడ్, నిఖిల్ పాల్గొన్నారు.

చందానగర్‌లో..

చందానగర్, జూలై 6(ఆంధ్రజ్యోతి): తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా చందానగర్‌లోని వేంకటేశ్వరస్వామి దేవాలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. తొలిపండుగ, ఆదివారం కావడంతో దేవాలయంలో ఉదయం నుంచే భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.



జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్



ఆల్విన్‌కాలనీ పీజేఆర్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బాబూ జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

ఖెల్‌కాలనీ, జూలై 6(ఆంధ్రజ్యోతి): దేశం కోసం అహర్నిశలు శ్రమించి, త్యాగాలు చేసిన మహనీయుల ఘన చరిత్ర చిరస్థాయిగా మిగిలిపోతుందని బీహెచ్ఈఎల్ ఎస్సీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, జనశక్తి మజ్దూర్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు జి.సురేందర్ పేర్కొన్నారు. మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా ఆదివారం టౌన్‌షిప్‌లోని ఎస్సీ అసోసియేషన్ కార్యాలయంలో వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలోని అట్టడుగు ప్రజల అభ్యున్నతికి జగ్జీవన్‌రామ్ చేసిన సేవలు ఎనలేనివన్నారు. దేశంలో నెలకొన్న ఆహార సంక్షోభాన్ని తొలగించేందుకు ఆయన రూపొందించిన ప్రణాళికలతో భారతదేశం ఇతర దేశాలకు ఆహార ధాన్యాలను అందించే స్థాయికి ఎదిగిందన్నారు. సమాజంలో అట్టడుగు వర్గాల వారిని విద్యాధికులుగా, ఆత్మాభిమానం కలవారిగా దళితులను తీర్చిదిద్దేందుకు జగ్జీవన్‌రామ్ ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ఎస్సీ అసోసియేషన్ సభ్యులు కొడాలి సురేష్, వెంకటస్వామి, దాస్, కోటేశ్వరరావు, నర్సింగరావు తదితరులు పాల్గొని జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు.

పీజేఆర్‌నగర్‌లో..

హైదర్‌నగర్, జూలై 6(ఆంధ్రజ్యోతి): బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతిని ఆదివారం ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు రాజా, గోపాల్, రామచంద్ర, తెనాలి పంతులు, గడ్డం శ్రీను, రాజేష్, నాగేశ్వరరావు, నారాయణ, సన్యాసిరావు, పెద్ద నాయుడు, జోసఫ్, అత్తర్‌సింగ్, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న బీహెచ్ఈఎల్ ఉద్యోగులు

సహాయ ఉపకరణాలకు ఆసక్తి చూపని దివ్యాంగులు

- ముగిసిన దరఖాస్తుల గడువు
- హైదరాబాద్ జిల్లాకు కేటాయించినది 449
- వచ్చిన దరఖాస్తులు 273

ఓల్డ్‌మలక్‌పేట జూలై 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఉచితంగా అందించే సహాయ ఉపకరణాల దరఖాస్తు గడువు ఈ నెల 5వ తేదితో ముగిసింది. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నా కొన్ని రకాల సహాయ ఉపకరణాలపై దివ్యాంగులు ఆసక్తి చూపలేదు. హైదరాబాద్ జిల్లాకు 449 వివిధ రకాల ఉపకరణాలు కేటాయించగా కేవలం 273 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 16 రకాల ఉపకరణాలు ఉన్నాయి. వాటిలో కొన్నింటికి మాత్రమే దివ్యాంగుల నుంచి డిమాండ్ ఉంది. బ్యాటరీతో నడిచే మినీ ట్రేడింగ్ ఆటో వెహికిల్స్‌కు ఎక్కువ డిమాండ్ ఉంది. హైదరాబాద్ జిల్లాకు ఈ వాహనాలు కేవలం 3 మూడు మాత్రమే కేటాయించగా.. 46 మంది దరఖాస్తు చేసుకున్నారు. రెటిరోఫిటెడ్ మోటార్ వెహికిల్స్ కోసం ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. 102 కేటాయించగా 122 దరఖాస్తులు వచ్చాయి. డిగ్రీ చదివే విద్యార్థులకు 32 ల్యాప్‌టాప్‌లు కేటాయించగా.. 11 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. ట్యాబ్‌లు 24 కేటాయించగా.. నాలుగు దరఖాస్తులు వచ్చాయి. టెక్నికల్ విద్యనభ్యసించే హయ్యర్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు ఏఐ టెక్నాలజీ ల్యాప్‌టాప్‌లు 16 కేటాయించగా.. 13 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు.



మలక్‌పేటలోని రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమశాఖ కార్యాలయం

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

బర్కత్‌పుర, జూలై 6 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచినా ఏ ఒక్క హామీ ఆచరణకు నోచుకోలేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏఐసీసీ అధినేత రాహుల్‌గాంధీకి బహిరంగ లేఖను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, రూ. 25 వేల పెన్షన్ ఇవ్వాలని, ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హామీలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికలు, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఉద్యమకారుల ఫోరం పోటీ చేస్తుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం నేతలు సురేందర్‌రెడ్డి, దయానంద్, గగన్ కుమార్, జానకిరెడ్డి, ఇంద్రకుమార్, రాంబాబు, శ్యామల, అనంతలక్ష్మి పాల్గొన్నారు.



బహిరంగ లేఖను విడుదల చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ తదితరులు



రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న ఖాజాగూడ బస్తీ వాసులు

'మాదిగలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు'

రాయదుర్గం, జూలై 6(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి ఖాజాగూడ గ్రామంలో ఎస్సీ కమిటీ హాల్ దగ్గర జూలై 7న ఎంఆర్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేసేందుకు కమ్యూనిటీ స్థలంలో జెండా దిమ్మెను ఏర్పాటు చేశారు. కాగా అదే గ్రామానికి చెందిన రాజు గౌడ్, అమర్నాథ్‌గౌడ్, అశోక్‌గౌడ్ తదితరులు వచ్చి జెండా కోసం ఏర్పాటు చేసిన దిమ్మెను ధ్వంసం చేసే ప్రయత్నం చేశారంటూ ఆదివారం రాయదుర్గం పోలీసులకు బస్తీవాసులు ఫిర్యాదు చేశారు. మాదిగలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పారు.

బోనాల సందడి



హైటెక్ సిటీలో ఆదివారం నిర్వహించిన బోనాల వేడుకల్లో బోనాలు తీసుకెళ్తున్న యువతులు.
- హైదరాబాద్ సిటీ, జూలై 6(ఆంధ్రజ్యోతి)



ఎమ్మెల్యే గాంధీతో నూతన అసోసియేషన్ సభ్యులు

కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి

హైదర్‌నగర్, జూలై 6(ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట డివిజన్ మైత్రినగర్ ఫేజ్-2 కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ నూతన అసోసియేషన్ ఆదివారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వివేకానందనగర్‌లోని తన కార్యాలయంలో కలిశారు. వారిని ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అందరినీ కలుపుకుని కలిసికట్టుగా కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఏ చిన్న సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో అసోసియేషన్ అడ్వైజర్లు చెన్నారెడ్డి, సుబ్రమణ్యేశ్వర్‌రావు, విజయ్‌భాస్కర్‌రెడ్డి, వీరేందర్‌చౌదరి, మురళీకృష్ణ, అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు సురేంద్రబాబు, రఘుమోహన్, జనరల్ సెక్రటరీ ఈశ్వర్‌కుమార్, జాయింట్ సెక్రటరీలు వెంకట పవన్‌కుమార్, రాంకుమార్, ట్రెజరర్ ధీరజ్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు భాస్కర్‌రెడ్డి, కల్యాణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



బసవతారకనగర్ వాసులతో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

బసవతారకనగర్ వాసులకు సీఎం అండగా నిలవాలి

రాయదుర్గం, జూలై 6(ఆంధ్రజ్యోతి): గౌలిదొడ్డి బసవతారకనగర్‌లో సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు జగదీష్, శేరిలింగంపల్లి నాయకుడు కొంగరి కృష్ణ ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 30 ఏళ్లుగా గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న వారి ఇళ్లను బీఆర్ఎస్ ప్రభుత్వం కూల్చివేసిన సమయంలో పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్‌రెడ్డి అండగా ఉంటానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు వారికి సీఎం అండగా ఉండాలని, ఇళ్ల స్థలాలు కేటాయించి రోడ్లు, కరెంటు, వాటర్ వంటి సదుపాయాలు కల్పించాలని కోరారు. గుడిసెవాసులను భయభ్రాంతులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కులవివక్షత పోరాట సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ప్రకాష్, రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు సత్యనారాయణరాజు, అంతయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్ తదితరులు

'ప్రజల కథే నా ఆత్మకథ' పుస్తకావిష్కరణ

గచ్చిబౌలి, జూలై 6(ఆంధ్రజ్యోతి): హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ రచించిన 'ప్రజల కథే నా ఆత్మకథ' పుస్తకాన్ని ఆదివారం కొండాపూర్‌లోని బీజేపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భిక్షపతియాదవ్ మాట్లాడుతూ.. ఈ పుస్తకం బండారు దత్తాత్రేయ సుదీర్ఘ రాజకీయ ప్రస్థానాన్ని, ఆయన ప్రజా జీవితాన్ని, విలువలు, ఆశయాలను, దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషిని వివరిస్తుందన్నారు. ఆయన ఆత్మకథే అయినప్పటికీ ఆయన జీవితంతో ముడిపడి ఉన్న రాజకీయ సామాజిక పరిణామాలను వివరిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు నాగులుగౌడ్, అంజనేయులు, ఎల్లేష్, వెంకటస్వామిరెడ్డి, నర్సింగ్‌యాదవ్, రమేష్, నరసింహ పాల్గొన్నారు.

'ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి'

గచ్చిబౌలి, జూలై 6(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి ఇజ్జత్‌నగర్‌లో సీపీఐ 4వ మహాసభ ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ నాయకులు పల్లా వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వలేని పక్షంలో 50గజాల ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.500కు సిలిండర్, మహిళలకు రూ.2500 వంటి సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలన్నారు. అనంతరం శేరిలింగంపల్లి సీపీఐ నూతన మండల కార్యదర్శులను, సహాయ కార్యదర్శులను రగారెడ్డి జిల్లా కార్యదర్శి జంగయ్య ప్రకటించారు. శేరిలింగంపల్లి మండల కార్యదర్శిగా టి.రామకృష్ణ, సహాయ కార్యదర్శులను, సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

గాజులరామారం, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం విద్యుత్ సబ్-స్టేషన్ పరిధిలో చెట్లకొమ్మల తొలగింపు, విద్యుత్ తీగలకు మరమ్మతుల కారణంగా కైలాస్‌హిల్స్, శంషీగూడ 11 కేవీ ఫీడర్ల పరిధిలో సోమవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఏఈ చైతన్య భార్గవ్ తెలిపారు. షిరిడీ హిల్స్, కైలాస్‌హిల్స్, నందినిహిల్స్, తిరుమల హిల్స్, ప్రాగా టూల్స్ కాలనీ, ఐశ్వర్యా ఎస్టేట్స్‌ల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.



ఆలయ కమిటీ సభ్యులకు లెటర్ ప్యాడ్‌ను అందిస్తున్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

మన సంస్కృతి గొప్పతనాన్ని చాటి చెప్పేవే బోనాలు

నిజాంపేట, జూలై 6 (ఆంధ్రజ్యోతి): నేటి తరానికి మన సంస్కృతి, సాంప్రదాయల గొప్పతనాన్ని చెప్పేవే బోనాలు పండుగ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నిజాంపేట జర్నలిస్టు కాలనీలోని చెర్ల ఎల్లమ్మ ఆలయానికి రంగులు వేయడానికి రూ. లక్షా 5 వేలును విరాళంగా ఆయన అందజేశారు. అనంతరం సీతారామ స్వామి ఆలయంలో తొలి ఏకాదశి సందర్భంగా పూజలు చేసి, ఆ తర్వాత రాజీవ్ గృహకల్ప కాలనీలో ఉమా మహేశ్వర నల్లపోచమ్మ ఆలయ కమిటీ సభ్యులతో ఆషాఢ బోనాల సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈనెల 20న నిర్వహించే బోనాల ఉత్సవాలకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ మారుతీసాగర్, అధ్యక్షుడు లాలయ్య, ప్రధాన కార్యదర్శి వెంకట్, కృష్ణారెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ఎల్‌ఓసీలను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు: కూన

షాపూర్‌నగర్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తోందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారరు. ఆదివారం గాజులరామారం డివిజన్‌లోని చిత్తారమ్మ ఆలయ ప్రాంగణంలో అనారోగ్యంతో బాధపడుతున్న ముగ్గురికి వైద్య ఖర్చుల నిమిత్తం సీఆర్‌ఎంఎఫ్ నుంచి మంజూరు ఎల్‌ఓసీ పత్రాలను అందజేశారు. కులకర్ణి స్వరూపకు రూ. 1.40 వేలు, గొడుగు రాజుకు రూ. 60 వేలు, తన్గల్లి కృపరాజుకు రూ. 60 వేలు ఎల్‌ఓసీలను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఆయన నియోజకవర్గానికి చెందిన పలువురి నుంచి వివిధ స్థానిక సమస్యలపై వినతిపత్రాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ, నియోజకవర్గంలోని అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ ప్రెసిడెంట్ కందాడి సుదర్శన్‌రెడ్డి, కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భైరి ప్రశాంత్‌గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, నాయకులు జయరామ్, రంగారావు, మోటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మూట్ కోర్టు పోటీలు

హైదర్‌నగర్, జూలై 6(ఆంధ్రజ్యోతి): అనంత లా కళాశాల ఆధ్వర్యంలో నాలుగు అంతర్ కళాశాలల మూట్ కోర్టు పోటీలు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాల్‌మార్ట్ సీనియర్ డైరెక్టర్, ఏఐ నిపుణుడు హేమాద్రి అనంతతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ చంద్రమతి, కరస్పాండెంట్ అనంత రవి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా హేమాద్రి అనంత మాట్లాడుతూ.. న్యాయ వ్యవస్థలో ఏఐ వినియోగం ఎన్నో మార్పులు తెస్తుందన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ ఎంవీ చంద్రమతి విద్యార్థుల కృషి, అంకిత భావాన్ని ప్రశంసించారు. విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో వాదోపవాదాలు వినిపించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

రోడ్డును తవ్వి.. పూడ్చకుండా వదిలేశారు!



తవ్విన చోట గుంతల్లో నిలిచిన వర్షపు నీరు

గాజులరామారం, జూలై 6 (ఆంధ్రజ్యోతి): పై కాలనీల నుంచి వేసిన డ్రైనేజీ పైప్ లైన్లను నాలాలో కలిపేందుకు రోడ్డుపై గుంతలను తవ్విన అధికారులు.. పని పూర్తయ్యాక వాటిని సరిగా పూడ్చకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు. దీంతో అధ్వానంగా తయారైన ఆ రోడ్డుపై రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. గాజులరామారం డివిజన్‌లోని మహాదేవపురం నుంచి కైలాస్ హిల్స్‌కు వెళ్లే నాలాకు లక్షల రూపాయలు ఖర్చు చేసి అధికారులు డ్రైనేజీ పైప్‌లైన్లు ఏర్పాటు చేశారు. ఆ పైప్‌లైన్ల ఏర్పాటు కోసం ఎల్లమ్మ బండ నుంచి మహాదేవపురానికి వెళ్లే రోడ్డు మధ్యలో తవ్వి నూతన లైన్లు ఏర్పాటు చేశారు. అయితే, తవ్విన గుంతను సరిగ్గా పూడ్చకపోవడం వల్ల వర్షం వచ్చినప్పుడు గుంతల్లో నీళ్లు నిలుస్తున్నాయి. దీంతో ఆ మార్గంలో రాకపోకలు సాగిస్తున్న ద్విచక్ర వాహనదారులు ఆ గుంతల వద్ద అదుపుతప్పి పడిపోతు న్నారు. అధికారులు స్పందించి, ఎల్లమ్మబండ నుంచి మహాదేవపురానికి వెళ్లే రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి ప్రమాదాలను నివారించాలని స్థానికులు కోరుతున్నారు.



రోడ్డుపై వేసిన డ్రైనేజీ మట్టి నుంచి మొలుస్తున్న మొక్కలు


రోడ్డుపైనే డ్రైనేజీ వ్యర్థాలు

కుత్బుల్లాపూర్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని అంబేడ్కర్‌నగర్‌లో పారిశుధ్య వ్యవస్థ అధ్వానంగా మారింది. కాలనీలోని అంబేడ్కర్ విగ్రహం సమీపంలో వీధుల్లో డ్రైనేజీ పైప్‌ల నుంచి వ్యర్థాలను, మట్టిని తొలగించి రోడ్డుపై వేశారు. వాటిని తరలించకపోవడంతో భరించలేనిదుర్వాసన వస్తోంది. ఆ వ్యర్థాల్లో మొక్కలు మొలుస్తున్నాయంటే పారిశుధ్య సిబ్బంది పని తీరు ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. సంబంధిత విభాగం ఉన్నతాధికారులు స్పందించి రోడ్డుపై ఉన్న డ్రైనేజీ వ్యర్థాలను వెంటనే తరలించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అర్ధాంతరంగా నిలిచిన అభివృద్ధి పనులు

రూ.90 లక్షలకు టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్

- పనులు సగం చేసి వదిలేసిన వైనం
- భగత్‌సింగ్‌నగర్ శ్మశానవాటికలో సదుపాయాలు లేక స్థానికుల అవస్థలు
- పట్టించుకోని ఉన్నతాధికారులు



సగం నిర్మించి వదలేసిన ఖననం చేసే ప్లాట్‌ఫాంలు



అర్ధాంతరంగా నిలిచిన స్నానపు గదుల నిర్మాణం

కుత్బుల్లాపూర్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): శ్మశాన వాటిక అభివృద్ధి పనులను కాంట్రాక్టర్ అర్ధాంతరంగా నిలిపివేయడంతో అంత్యక్రియల కోసం వచ్చేవారు ఇబ్బందులు పడుతున్నారు. పనులు సత్వరం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్ అధికారులకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

- చింతల్ డివిజన్ పరిధిలో ని భగత్‌సింగ్‌నగర్‌లో సుమారు ఐదెకరాల స్థలంలో శ్మశాన వాటిక ఉంది. ఇక్కడ మౌలిక వసతులు లేకపోవడంతో సుమారు రూ.90 లక్షలతో అభివృద్ధి చేయాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. రెండు బర్నింగ్ ప్లాట్‌ఫాంలు, ప్రజలు కూర్చునేందుకు బెంచీ లు, మూత్రశాలలు, స్నానపు గదులతో పాటు ఇతర పనులు చేపట్టేందుకు టెండర్లు పిలువగా, ఓ కాంట్రాక్టర్ పనులను దక్కించుకున్నాడు. అయితే, కాంట్రాక్టర్ బర్నింగ్ ప్లాట్‌ఫాంలతో పాటు బెంచీలు ఇతర పనులు సగం వరకే చేసి వదిలేశాడు. మూత్రశాలలు, స్నానపు గదులను నిర్మించి సిమెంట్ ప్లాస్టరింగ్ చేయకుండా వదిలేశాడు. స్నానపు గదులు అందుబాటులోకి రాకపోవడంతో అంత్యక్రియలకు వచ్చి న వారు అసోసియేషన్ వారు ఆరు బయట తాత్కా లికంగా ఏర్పాటు చేసిన ట్యాబ్ వద్ద స్నానాలు చేయాల్సి వస్తోంది. గేటు ముందు ఏర్పాటు చేసిన మొబైల్ టాయిలెట్లు కూడా పాడైపోవడంతో ఉపయోగం లేకుండా పోయా యని పలువురు చెప్తున్నారు.



స్నానపు గదుల లోపలి భాగంలో మొలిచిన మొక్కలు, గడ్డి

ఖాళీ స్థలమంతా కంప చెట్లే

ఇలా ఉండగా, సుమారు ఐదెకరాలకు పైగా ఉన్న శ్మశాన వాటికలో నాలుగు ఎకరాల వరకు ఖాళీ స్థలముంటుంది. అందులో గ్రీనరీతో పాటు ఆహ్లాదాన్ని పంచేందుకు సకల సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. కానీ అవేమీ పట్టించుకోకపోవడంతో పూర్తిగా పిచ్చి మొక్క లు, ముళ్లచెట్లు ఏపుగా పెరిగిపోయాయి. దీంతో ఆ మొక్కల్లోంచి పాములు, విషపురుగులు వంటివి ఎక్కడ బయటకు వచ్చి తమను కాటు వేస్తాయోనని అంత్యక్రియలకు వచ్చే ప్రజలు భయపడుతున్నారు.

మద్యం ప్రియుల అడ్డాగా..

శ్మశాన వాటికలోని ఖాళీ స్థలంలో ప్రతి రోజూ సాయంత్రం మద్యం బాబులు తిష్టవేసి పార్టీలు చేసుకుంటున్నారు. దీంతో పక్కనే గల రోడ్డుపై నుంచి వెళ్లేందుకు స్థానిక మహిళలు జంకుతున్నారు. ఇకనైనా జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులు అర్ధంతరంగా నిలిచిపోయిన భగత్ సింగ్‌నగర్ శ్మశాన వాటికి అభివృద్ధి పనులు పూర్తయ్యేందుకు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

డబ్బులు సరిపోలేదని ఆపేశారు

● ఇంజినీరింగ్ అధికారి శిరీష

భగత్‌సింగ్‌నగర్ శ్మశాన వాటిక అభివృద్ధి పనులు సగంలోనే నిలిచిపోవడంపై ఇంజినీరింగ్ అధికారి శిరీషను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా.. టెండర్ వేసిన దానికంటే ఎక్కువ డబ్బులు ఖర్చు అవుతుండటంతో కాంట్రాక్టర్ పనులను నిలిపి వేశారని తెలిపారు. పూర్తిస్థాయి విచారణ చేసి అవసరమైన నిధులను మంజూరు చేయించి అభివృద్ధి పనులను పూర్తి చేయించేందుకు కృషి చేస్తామన్నారు.

ఖాళీ స్థలంలో పెరిగిన పిచ్చి మొక్కలు



ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

● ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్

బర్కత్‌పుర, జూలై 6 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచినా ఏ ఒక్క హామీ ఆచరణకు నోచుకోలేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏఐసీసీ అధినేత రాహుల్‌గాంధీకి బహిరంగ లేఖను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, రూ. 25 వేల పెన్షన్ ఇవ్వాలని, ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హామీలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికలు, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక, జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ఉద్యమకారుల ఫోరం పోటీ చేస్తుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం నేతలు సురేందర్‌రెడ్డి, దయానంద్, గగన్ కుమార్, జానకిరెడ్డి, ఇంద్రకుమార్, రాంబాబు, శ్యామల, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఏఐసీసీ అధినేత రాహుల్‌గాంధీకి బహిరంగ లేఖను విడుదల చేస్తున్న డాక్టర్ చీమ శ్రీనివాస్ తదితరులు



ఎమ్మెల్యే వివేకానంద్‌కు వినతిపత్రం అందజేస్తున్న దూలపల్లి గ్రామస్థులు

కమ్యూనిటీహాల్‌కు నిధులు మంజూరు చేయండి

● ఎమ్మెల్యేకు ఫస్ట్ ఎవెన్యూ కాలనీవాసుల వినతి

పేట్‌బషీరాబాద్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : కమ్యూనిటీ హాల్‌కు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు ఫస్ట్ ఎవెన్యూ కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేను ఆదివారం జీడిమెట్ల డివిజన్ దండమూడు ఎన్‌క్లేవ్ లోని ఆయన నివాసంలో కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. కాలనీలో కమ్యూనిటీ హాల్ లేకపోవడంతో సమావేశాలతో పాటు కాలనీవాసులు చిన్నపాటి శుభాకార్యాలు నిర్వహించలేకపోతున్నారని తెలిపారు. కాలనీలో ఉన్న ఖాళీ స్థలంలో భవనాన్ని నిర్మించుకునేందుకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేను వారు కోరారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మధుగౌడ్, నరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, సభ్యులు రామిరెడ్డి, ధనుంజయ్ రావు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం ఇప్పించండి

రోడ్డు విస్తరణ వల్ల ఇళ్లు, దుకాణాలు కోల్పోతున్న తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లి గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం వారు ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. దూలపల్లిలో రోడ్డును 100 అడుగులకు విస్తరిస్తున్నారని, ఈ నేపథ్యంలో గ్రామంలోని 121 మందికి నోటీసులు ఇచ్చారని పీఏసీఎస్ డైరెక్టర్ బూరుగుబావి సత్యనారాయణ, హనుమంతరావు గ్రామస్థులు ఎమ్మెల్యేకు వివరించారు. వారం రోజుల్లో ఇళ్లు, దుకాణాలు ఖాళీ చేయాలని నోటీసుల్లో పేర్కొన్నారని, తమకు మార్కెట్ రేటు ప్రకారం నష్ట పరిహారం ఇప్పించాలని వారు ఎమ్మెల్యేను వేడుకున్నారు.

కాలనీ సంక్షేమ సంఘాల్లో యువత భాగస్వామ్యం కావాలి

గాజులరామారం, జూలై 6 (ఆంధ్రజ్యోతి): కాలనీ సంక్షేమ సంఘాల్లో యువత భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. గాజులరామారం డివిజన్ మెట్కానిగూడ , కృష్ణమహాలక్ష్మీనగర్ కాలనీ నూతన వెల్ఫే అసోసియేషన్ సభ్యులు ఆయనను కలిసి, తమ కాలనీలోని సమస్యలను వివరించారు. ప్రధానంగా 10 రోజులకోసారి నీరు సరఫరా అవుతుండటంతో తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు అరుణ్‌కుమార్, ఉపాధ్యక్షులు రఘుపతిరెడ్డి, రమణ, రమేష్, సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.



గోదావరి హోమ్స్‌లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో క్యూలైన్‌లో భక్తులు



జగద్గిరిగుట్టలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో..

భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి

● శ్రీవారి దర్శనానికి ఆలయాలకు పోటెత్తిన భక్తులు

పేట్‌బషీరాబాద్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): తొలి ఏకాదశి పర్వదినాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నిజాంపేట కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీల పరిధిలోని షాపూర్‌నగర్, జీడిమెట్ల, కుత్బుల్లాపూర్, గాజులరామారం, రంగారెడ్డినగర్, జగద్గిరిగుట్ట, సుభాష్‌నగర్‌లలోని ఆలయాల్లో స్వామి వారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. నార్త్ ఎన్‌సీఎల్ కాలనీ గోదావరి హోమ్స్, రుక్మిణి ఎస్టేట్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో అర్చకులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకారోత్సవం, శేష వాహన సేవ నిర్వహించారు. అందంగా అంకరించిన శేషవాహనంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను గర్భ గుడి నుంచి ఊరేగింపుగా ఆలయ ఆవరణలోని మండపంలోకి తీసుకొచ్చారు. మేళ తాళాలు, అర్చకుల వేదమంత్రాలు, భక్తుల హరినామ స్మరణ మధ్య స్వామివారి ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు.



నార్త్ ఎన్‌సీఎల్ కాలనీలో ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న వేంకటేశ్వర స్వామి



నార్త్ ఎన్‌సీఎల్ కాలనీలో స్వామివారి ఊరేగింపు

కొట్టి నాలాపై పడేశారు సరే.. తీసేదెవరు?

పంచశీల కాలనీలో 20 రోజులుగా తరలింపునకు నోచుకోని చెట్లకొమ్మలు

పేట్‌బషీరాబాద్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : తీగలకు అడ్డుగా ఉన్నాయని చెట్ల కొమ్మలను కొట్టించిన అధికారులు వాటిని తరలించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని పంచశీల కాలనీలోని వీధిలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్నాయని చెట్ల కొమ్మలను కొట్టించి అక్కడే రోడ్డు పక్కన ఉన్న డ్రైనేజీ నాలాపై పడేశారు. ఇప్పటికి 20 రోజులు కావస్తున్నా వాటిని నాలాపై నుంచి తొలగించేందుకు విద్యుత్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కొమ్మలను కొట్టిన వారిని తొలగించాలనే నిబంధన ఉన్నా విద్యుత్ సిబ్బంది పట్టించుకోవడం లేదు. వర్షం కురిసినప్పుడు రహదారిపై ఉన్న నీళ్లు నాలాలోకి వెళ్లలేకుండా ఈ కొమ్మలు అడ్డుపడుతున్నాయని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నల్లాపై ఉన్న చెట్లకొమ్మలను తొలగించాలని కోరుతున్నారు.



రోడ్డు పక్కన డ్రైనేజీ నాలాపై కొట్టి పడేసిన కొమ్మలు

సహాయ ఉపకరణాలకు ఆసక్తి చూపని దివ్యాంగులు

- ముగిసిన దరఖాస్తు గడువు
- హైదరాబాద్ జిల్లాకు కేటాయించినది 449
- వచ్చిన దరఖాస్తులు 273



మలక్‌పేటలోని రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమశాఖ కార్యాలయం

ఓల్డ్‌మలక్‌పేట జూలై 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఉచితంగా అందించే సహాయ ఉపకరణాల దరఖాస్తు గడువు ఈ నెల 5వ తేదితో ముగిసింది. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నా కొన్ని రకాల సహాయ ఉపకరణాలపై దివ్యాంగులు ఆసక్తి చూపలేదు. హైదరాబాద్ జిల్లాకు 449 వివిధ రకాల ఉపకరణాలు కేటాయించగా కేవలం 273 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 16 రకాల ఉపకరణాలు ఉన్నాయి. వాటిలో కొన్నింటికి మాత్రమే దివ్యాంగుల నుంచి డిమాండ్ ఉంది. బ్యాటరీతో నడిచే మినీ ట్రేడింగ్ ఆటో వెహికిల్స్‌కు ఎక్కువ డిమాండ్ ఉంది. హైదరాబాద్ జిల్లాకు ఈ వాహనాలు కేవలం 3 మూడు మాత్రమే కేటాయించగా.. 46 మంది దరఖాస్తు చేసుకున్నారు. రెటిరోఫిటెడ్ మోటార్ వెహికిల్స్ కోసం ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. 102 కేటాయించగా 122 దరఖాస్తులు వచ్చాయి. డిగ్రీ చదివే విద్యార్థులకు 32 ల్యాప్‌టాప్‌లు కేటాయించగా.. 11 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. ట్యాబ్‌లు 24 కేటాయించగా.. నాలుగు దరఖాస్తులు వచ్చాయి. టెక్నికల్ విద్యనభ్యసించే హయ్యర్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు ఏఐ టెక్నాలజీ ల్యాప్ టాప్‌లు 16 కేటాయించగా.. 13 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు.